# నిఫాఖ్ చిహ్నాలు

﴿إِنَّ الْمُنَافِقِينَ يُخَادِعُونَ اللهَ وَهُوَ خَادِعُهُمْ وَإِذَا قَامُوا إِلَى الصَّلَاةِ قَامُوا كُسَالَى يُرَاءُونَ النَّاسَ وَلَا يَذْكُرُونَ اللهَ إِلَّا قَلِيلًا﴾ [النساء:142]

﴿ఈ కపటులు (మునాఫిఖులు) అల్లాహ్ ను మోసం చేస్తున్నారు. వాస్తవానికి అల్లాహ్ యే వారిని మోసంలో పడవేశాడు. వారు నమాజ్ కొరకు లేస్తే, బద్ధకంగా, కేవలం ప్రజలకు చూపేందుకే లేస్తారు. అల్లాహ్ ను చాలా తక్కువగా స్మరిస్తారు﴾. (నిసా 4: 142).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: (آيَةُ الْمُنَافِقِ ثَلَاثٌ إِذَا حَدَّثَ كَذَبَ وَإِذَا وَعَدَ أَخْلَفَ وَإِذَا اؤْتُمِنَ خَانَ).

**82- "మునాఫిఖు చిహ్నాలు మూడుః మాట్లాడితే అబద్ధం పలుకు తాడు. వాగ్దానం చేస్తే వ్యతిరేకమే చేస్తాడు. అతన్ని నమ్మి ఏదైనా అమానతు (అప్పగింత) అతని వద్ద పెడితే దాన్ని కాజేస్తాడు"** అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారని అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (బుఖారి 33, ముస్లిం 59).

*ఈ హదీసులోః*

నిఫాఖ్ రెండు రకాలుః- ఒకటిః విశ్వాసానికి సంబంధించినది, రెండవదిః కర్మలకు సంబంధించినది. ఇక్కడ కర్మలకు సంబంధిం- చినదే ఉద్దేశింపబడినది. ముస్లింలో నిఫాఖ్ కు సంబంధించిన ఒక భాగం లేదా అనేక భాగాలు ఉండవచ్చు. నిఫాఖ్ భాగాలు అనేకం. అందులో కొన్ని, మరి కొన్నిటి కన్నా ఎక్కువ భయంకర మైనవి. ఎవరు నిఫాఖ్ గుణం అవలంబించి దాన్ని విడనాడ కుండా ఉంటాడో అలాంటి వ్యక్తి మునాఫిఖ్ లో లెక్కించబడతాడు. నిఫాఖ్ యొక్క చిహ్నాలున్నాయి. ఎవరిలో అవి ఉన్నాయో అంత మేరకు అతనిలో నిఫాఖ్ ఉన్నట్లు.

అబద్ధం మాట్లాడడం నిషిద్ధం అని, అది మునాఫిఖుల గుణం అని తెలిసింది. వాగ్దాన వ్యతిరేకం నిషిద్ధం. అది విశ్వాసి గుణం కాదు. అమానతులో మోసం చేయడం నిషిద్ధం. అలా చేయువానిలో నిఫాఖ్ ఉన్నట్లు. విశ్వాస సంబంధమైన నిఫాఖ్ ఇస్లాం నుండి బహిష్కరణకు కారణం అవుతుంది. కాని క్రియ సంబంధమైన నిఫాఖ్ అలా కాదు. అందు వల్ల మనిషి ఇస్లాం నుండి బహిష్కరింపబడడు. అది కబీర గునాహ్ (ఘోర పాపాల్లో) లెక్కించబడుతుంది.

**عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو ﵄ أَنَّ النَّبِيَّ ﷺ قَالَ: (أَرْبَعٌ مَنْ كُنَّ فِيهِ كَانَ مُنَافِقًا خَالِصًا وَمَنْ كَانَتْ فِيهِ خَصْلَةٌ مِنْهُنَّ كَانَتْ فِيهِ خَصْلَةٌ مِنَ النِّفَاقِ**

حَتَّى يَدَعَهَا إِذَا اؤْتُمِنَ خَانَ وَإِذَا حَدَّثَ كَذَبَ وَإِذَا عَاهَدَ غَدَرَ وَإِذَا خَاصَمَ فَجَرَ).

83- **"ఏ వ్యక్తిలో ఈ నాలుగు గుణాలుంటాయో అతను అసలైన మునాఫిఖ్. ఒక వేళ అతనిలో వీటిలోని ఒక్క గుణం ఉన్నా అతను దానిని వదలనంత వరకు అతనిలో నిఫాఖ్ కు సంబంధించిన ఒక గుణం ఉన్నట్లే. ఆ నాలుగు గుణాలు ఇవిః అతన్ని నమ్మి ఏదయినా అమానతు అప్పగించినప్పుడు అతను దాన్ని కాజేస్తాడు. నోరు విప్పితే అబద్ధం పలుకుతాడు. మాటిస్తే దాన్ని నిలబెట్టుకోడు. ఎవరితోనయినా జగడం జరిగితే అన్యాయానికి దిగుతాడు"** అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ { ఉల్లేఖించారు. (బుఖారి 34, ముస్లిం 58).

*ఈ హదీసులోః*

నిఫాఖ్ గుణాలు బాహుళ్యంగా, నానారకాలుగా ఉన్నాయి. ఈ హదీసులో చెప్పబడిన సంఖ్య వాటి పరిమితం తెలుపుటకు కాదు. అవే కాకుండా మునాఫిఖుల గుణాలు ఇంకెన్నో ఉన్నవి. నిఫాఖ్ గుణాలు ప్రజల్లో విభిన్న రీతుల్లో ఉన్నాయి. కొందరిలో చాలా తక్కువ, మరికొందరిలో చాలా ఎక్కువ, కొందరిలో ఏ మాత్రం లేవు.

వాగ్దనం చేసి భంగపరచకూడదని ఇందులో తెలిసింది. ఇది మునాఫిఖుల ప్రత్యేక గుణం. జగడములాడినప్పుడు ధర్మం నుండి వైదొలుగుట నిషిద్ధం. ఇలా చేయువాడు మునాఫిఖని, ధర్మం పట్ల హేళన చేయువాడని నిదర్శనం.

عن أَنَسٍ ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: **(آيَةُ الْإِيمَانِ حُبُّ الْأَنْصَارِ وَآيَةُ النِّفَاقِ بُغْضُ الْأَنْصَارِ).**

**84–** ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారని అనస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "**అన్సారులను ప్రేమించడం విశ్వాస చిహ్నం (నిదర్శనం). అన్సారులను అసహ్యంచుట నిఫాఖ్ చిహ్నం**". (బుఖారి 17, ముస్లిం 74).

## *ఈ హదీసులోః*

అన్సార్ –రజియల్లాహు అన్హుం–ల ఘనత ఉంది. విశ్వాసానికి చిహ్నాలు, నిదర్శనాలు ఉంటాయి. అలాగే నిఫాఖ్ కు కూడాను. 'అన్సార్' ఖుర్ఆన్, హదీసులో వచ్చిన ధార్మిక పేరు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీన నగరానికి వలస వచ్చాక ఆయనకు అన్ని విధాలుగా సహాయపడినవారి పేరు ఇది. వారి వారి కర్మలు, ఇస్లాంలో వారి త్యాగాల పరంగా ప్రజలు వేరు వేరు స్థానాల్లో ఉంటారు. అన్సార్ ఈ శ్రేష్ఠ నామాన్ని ప్రవక్తకు సహాయం చేసి పొందారు. దీన్ని బట్టి తెలిసే ఒక విషయం ఏమిటంటే ధర్మానికి సహాయపడ్డ ప్రతీవానితో ప్రేమించడం కూడా విశ్వాసమే. అలాగే హృద–యానికి సంబంధించిన కర్మలు కూడా విశ్వాసంలో లెక్కించబడతాయి. స్వయంగా విశ్వాసం కూడా ఒక కర్మయే. అందరిలో విశ్వాసం ఒకే రకంగా ఉండదు. తరుగుతుంది, పెరుగుతుంది. ప్రేమ, అసహ్యం కూడా కర్మలే. వాటిపై కూడా మనిషికి సత్ఫలితం, దుష్ఫలితాలు లభిస్తాయి.